"పిల్లిని చంకన పెట్టుక వచ్చారంటారు కాని ఇదేమిటండీ"

"ఏమిటే?"

"ఏమిటే ఏమిటండీ! ఈ కోతి ఎక్కడ దాపురించిందండీ?"

"ఛా ఛా అలా అనకు హనుమాన్ హనుమాన్"

"ఈ తంపి ఏమిటండీ?"

"చాలులే నువ్వే నామాట లెక్క చేయకపోతే"

"అదేమిటండీ ఇప్పుడు నే నేమన్నాను ఈ జవెకు బెత్తెగు కొంపలో ఈ"

"అదుగో అదే వదన్నా మన పార్టీ చిహ్నం మన పార్టీచిహ్నం హనుమాన్ జైహనుమాన్"

"ఏమిటె నిన్నేగా దసరా కుర్రాళ్లలా

"తినటానికి లేవుగాని, కోతులకూ, కొండముచ్చులకూ కూడా వస్తయ్‌గావును లేసన్‌వాళ్ళను మీ హనుమాన్‌కు ఇవ్వమనండి టెంపరరీ లేసనింగ్ కార్డో లేక పర్మనెంటు లేసన్ కార్డో"

తలు పెవరో తట్టారు

అతను వెళ్ళి తీశాడు

"ఏమేవ్! మీ పెద్దమ్మ పెద్దకొడుకు వచ్చాడు" అన్నాడు

"అంతా కులాసా అన్నయ్యా" అంటూ చెంబుతో నీళ్లు తీసుకువెళ్ళింది

అన్నయ్య కాళ్లు కడుక్కొని, తెల్లపోయాడు - కుర్చీలో కూర్చున్న హనుమాన్‌ని చూసి

"ఇదేమిటే అమ్మాయ్" అన్నాడు అన్నయ్య

"ఏంచెప్పను నాయనా మీ బావగారు కిష్కింధాపుర"

కాదన్నమాట లే అన్నయ్యా నీళ్లు సిద్ధంగా ఉన్నయ్ ఇంకోమ్మ కులాసాగా ఉందా? జ్వరం ఇంకా వస్తూనే ఉందా" అని అడిగింది సీత

"ఆ ఏమిటో నాకీ పనే సరిపోతోంది ఆవిడ లేచినరోజు లేస్తోంది పడుకున్నరోజున పడుకుంటోంది"

"అదేమిటన్నయ్యా"

"ఏంచేస్తాం ఇదుగో వద్దు వద్దంటె నలుగురు స్నేహితులు ఇదొకటి మెడకంట గట్టారు దీనితో ఊపిరాడ ట్లేదు ఊరూరూ తిరగటం అడ్డమైనవాళ్ళనూ చూడటం గొంతుక పొంగురుకూడా పోతోంది"

"అయితే అమ్మసంగతి"

"పూజారి వైద్యుడు మందిస్తున్నాడులే . ఇదిగో ఈ పోటీలో గెలిచాక, ఆవిడను

బాణం పుచ్చుకుని తయారయారు మళ్లీ ఇవ్వాళ ఈ కోతి కాదు హనుమాన్"

"ఏనాటే ఆడవాళ్ళ కేం తెలుస్తయ్ రాజకీయాలు ఈ హనుమాన్‌కి కాసిని టీయ్యం ఇయ్యి"

"అలాగే మాటెట్లు కావద్దూ మీకు" అంటూ ఇంటావిడ లోపలకు పోయింది

హనుమాన్ కుర్చీ ఎక్కి కూర్చున్నాడు మూర్ఛపోయిన లక్ష్మణస్వామికి చేసిన మహోపకారం కంటె కూడా ఈ మానవమాత్రునికే ఎంకెక్కువ సహాయం కావ్య వలసిన సమయం వచ్చింది - హనుమాన్‌కు ఆనాడు, ఈనాడుకూడా రామరాజ్య సంరక్షణకే హనుమన్ నడుంవంచటం, కాదు తోక తెత్తటం

ఇంట వికి వంటంట్లోంచి ఎంతసేపటికీ రాకపోవటంతో హనుమాన్ భక్తుడు లోపలకు వెళ్లి, "బియ్యం ఏవే?" అన్నాడు

ఆమె ఏమీ మాట్లాడలేదు

"నిన్నేనే?" అన్నాడు

"సరేలే ఏం బావగారూ! ఏమిటి మీరుకూడా నిలబడుతున్నారా?" అని వినయంగా అడిగాడు ఆంజనేయులు

"మీరుకూడా అంటె?" అన్నాడు రామం

"ఆ ఏంలేదు మీకు ఉత్తరం వ్రాద్దామని అనుకుంటున్నాను నేను నిలబడుతున్నాను నెమలికోసం ఎంత ప్రయత్నించినా దొరకట్లేదు ఒక నెమలిని ఊరేగిస్తే, అందరికీ మనగురించి సులభంగా బోధపడుతుంది

"నువ్వుకూడా నిలబడుతున్నావన్నమాట" అన్నాడు రామం

"స్లోగన్‌కూడా మంచిది దొరికింది 'నెమలికే నీ ఓటు' ఎలా ఉందండీ బావగారూ!" అన్నాడు ఆంజనేయులు

"నా స్లోగన్‌కూడా విను ఆంజనేయస్వామికే మీ ఓటు" అన్నాడు రామం

"అంటె మా అన్నయ్యకేగా" "చాలుగాని బావమరదులపోటీ భారతంలోనే

ఒకసారి పట్నం తీసుకుపోయి, ఎవరు పర్తుకు"

## 2

భోజనం ఆరంభమైంది అశుభాశుభ వడియాలు నాలుగు వడ్డించింది

"ఇదిగో అన్నయ్యా బాణం అని, కోతి అని, కొమ్మచ్చు అని ఈ దశావతారాలతో మీ బావ సతమతమవటమూ, ఇంట్లో


## నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది హమేము, నిక్కాక, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు 3-4-0 పోస్టేజి 12 అ

పి సి ఏ & కంపెని "ఆయుర్వేదసమాజం"

పెరిదేపి-నెల్లూరు జిల్లా

కూర నార ఉందో లేదోకూడా పట్టించుకో పోవటమూ ”

“అదేమిటే సాయంకాలం కొట్టు వాడిని బంగాళదుంపలు పంపమన్నానే ”

“అలాగేలెండి రేపు పొద్దుటికి వస్తయ్ గంపెడు ”

ఆంజనేయులు పాపం చాలా ఆకలితో ఉన్నాడు బస్తీభోజనం ఇంత కేవలం వేదాంతప్రబోధంగా ఉంటుందని అతను ఊహించలేదు ఇంట్లో ముట్టి ఎరగని వడియాలనే ఎలాగో కరకర నములుతున్నాడు

“అబ్బ ఇవాళ మరీ నీళ్లుకలిపిందేమో ఆ గొల్లది మజ్జిగలో ?” అన్నాడు రామం

నిజానికి ఇంటావిడకు భగ్గున కోపం మండింది రెండు నెలలనుంచి ఆ గొల్లదానికి ఇవ్వవలసినది ఇవ్వక, దాన్ని ఇవ్వాళ అని, రేపని వేధించి, ప్రాణం తీస్తుంటే, ఇంకా నాలుగు నీళ్ళోసి తెల్లనీళ్లు పోస్తోంది అవీ పొయ్యకపోతే!

ఇంతలో రామం మళ్లీ అందుకున్నాడు

“రేపటినుంచీ మజ్జిగ పాలు పెరుగు తీసుకు రమ్మను ”

“చిత్తం!” అంది సీత

ఒక్కసారిగా సైకిళ్ళగంటలు గణగణమని మోగినయ్ నాలుగు సెకనులూ కోట్లు వేసుకొని ఇంటాయన గబగబా వీధిలోకి వెళ్లాడు సుమారు ఇరవయ్ సైకిళ్ళదాకా ఉన్నయ్ ముఖాలకు కోతిబొమ్మలను పెట్టుకొని కుర్రాళ్లు నిలబడ్డారు

రామం “భేష్ భేష్ ఇదుగో గంటలు మటుకు క్షణం ఆగకుండా మోగాలి తర్వాత రేపటినుంచీ ప్రతి సైకిల్‌కి టార్చి ఒకటార్చి ఉండాలి” అన్నాడు

వాళ్ళలో ఒకడు నీళ్లు నములుతూ “మరి మరి” అన్నాడు

అంతాకూడా స్పష్టా స్పష్టంగా ఏదో గొణిగారు

“ఏమిటి?” అన్నాడు రామం

“మరి ఆయన ఇంకో అర్థరూపాయి ఇస్తామన్నారు ”

“అంటానికేంలే వెళ్లండి వెళ్లండి ” అన్నాడు రామం

“కాదులేండి కాదులేండి ” అని గొణిగారు కొందరు

అప్పుడే కొందరి ముఖాలు భయంకర జంతువుల ముఖాలైనయ్ ఆ అట్ట బొమ్మలనే తిరగేశారు వెంటనే కోతులు కారిన ఆ ముఖాల్లో పెద్ద పులులు గాండ్రిస్తున్నయ్

రామం రెండడుగులు ముందుకు వేసి, “ఇదుగో ఉండండి ఉండండి” అన్నాడు

వాళ్లు అప్పుడే గంటలు మోగిస్తూ వెంటూ ఫర్లాంగుదూరం వెళ్లారు

దిగాలా ముఖంతో రామం వెనక్కు తిరగానే, నవ్వులకు చిన్న బోయాడు భార్య, బావమరది విరగబడి నవ్వుతున్నారు

## 3

“ఇదుగో సీతే” అన్నాడు రామం ఆప్యాయంగా

“ఏమిటి?” అంది సీత

“ఏమిటీ ఆ అదిగో పొరుగావిడతో ఆ పోరు పెట్టుకుంటావేమిటి?”

“ఏం?”

“ఏమేమిటే? తెల్లారి లేవగానే కలహాలా?” అన్నాడు రామం, శాంత స్వరంతో

“నాయనే కొత్తలోంది ఈ యింట్లో అడుగు పెట్టి ” అని ఇంకా ఏమో ఇంటావిడ అనబోతుంటేగా రామం అందుకున్నాడు

“సరే ఇన్నాళ్లూ మీ ఇద్దరూ నవ్వు పచ్చగడ్డి వేస్తే, భగ్గున మండుతోంది అనుకో, కాని ఇదిగో ఆ ఓట్ల పబ్బందాకా కాస్త తమాయించు ఆవిడకు ఓటు ఆవిడ విధవాడ బిడ్డకు ఓటు ఆయన కూడా ఆవిడ ఎంత చెప్తే అంత కాస్త ఆవిడని ఈ నాలుగు రోజులూ మంచి చేసుకుంటె ” ఇంటావిడ కొంటెగానవ్వి, “నల్లి ఆవిడతోనే మాట్లాడిరండి ఇప్పుడాయన కూడా ఇంట్లో లేరు ” అంది

రామం ఉత్సాహం పొంది, “ఇదిగో అయితే కాస్త ఆవిడను ఇటు పిలు ” అన్నాడు

పక్కావిడ కూడోపిల్ల, ఎనిమిదేళ్లపిల్ల గ్లాసుతో కాఫీ పోసి తెచ్చి, “మా అమ్మ ఇవ్వమంది” అని కిక్కు బిక్కు మంటూ నుంచుంది

సీత గ్లాసు అందుకొని, “ఇదుగో మాతారా తీసుకో వెళ్లటమేమో తలకు కొప్పుగా తీసుక వెళ్లటమూనూ తిరిగి ఇచ్చేటప్పుడు ఏమో అంచుకు కూడా నిండకుండా పంపటం” అని చిదరించుకుంది


“ఇదుగో అదే కాస్త తగ్గమన్నాను గుండా గ్లాసు ఇచ్చిపంపు” అన్నాడు

పిల్ల గ్లాసుతో మళ్ళీ వెనక్కు తిరగకుండా పరుగెత్తింది


# రాజాబ్రాండ్ బంగారు కవరింగ్

## ఆభరణములు

కలకు 10॥ సం॥ గ్యారంటీ




రెండు బాడం కాపి చంద్రహారములు 42 యించి పేట 1 కి రు 11/ సాదా నల్లపూసల చైను 18 యించి 1 కి రు 5/ ఫ్లవర్ నల పూసల చైను 18" యించి 1 కి రు 7/8/- ఆర్డరుతో 800 డిజైనులుగల క్యాటలాగుపంపబడును ప్యాకింగు పోస్టేజి రు 1 0 0 అదనము

రాజాగోల్డు కవరింగ్ కంపెనీ,(రిజిష్టర్డు)

రాజాబిల్డింగ్సు, మచిలీపట్నం



# కోకోక్రకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకమునకు రు 1-8-0 పోస్టుఖర్చు అ 6 రు 1-14-0 మనియార్డరు వేయవలెను వి పి లేదు జై హింద్ బుక్ డిపో, అరుణాచలం మొదలివీధి, 26 బీటు మద్రాసు



## రు 1000 బహుమానం

# లెప్సర్ క్యూర్

(రిజిష్టర్డు)

కుష్టు, బొల్లి, సుఖరోగాదులకు

గ్యారంటీ చికిత్స

అన్ని భాషలలోను కేటలాగు ఉచితం

# లక్ష్మీ అండ్ కో

(రిజిష్టర్డు)

H O వాల్తేరు ఆర్. యస్.

బ్రాంచీలు

2/135 బ్రాడ్వే మదరాసు.

గాంధినగర్, విజయవాడ.

కటక్, సికింద్రాబాదు,

రాజమండ్రి etc

రామం మళ్లీ అందుకున్నాడు.

"ఆ కొత్త కాఫీ పొడికోసం ఈక్షణం లోనే మళ్ళీ నోరు పారేసుకుంటున్నావు ఈ నాలుగు రోజులూ కొత్త ఆగకే అంటే."

"అలాగే ఓటు ఓటు అని కాఫీ పొడులు, కొరాలు పక్క వాళ్ళకు దానం చేస్తే బాగానే ఉంటుంది"

"సరేగాని ఇదుగో స్నేహితుడి కారువస్తుంది నువ్వేమో దబ్బున తయారవ్వమరి"

"ఇదిగో మొన్నే చెప్పేగా ఈ ఓటు జాతరకోసం నేను గడాచారిలా బయలుదేరను. నావల్లకాదు," అంది సీత

"అది కాదే ఒక్కసారి నువ్వు వెళ్ళి, ఆడవాళ్ళతో మాట్లాడు చాలు తర్వాత సంగతి నే మాసుకుంటా" అన్నాడు రామం

బలవంతంమీద తయారైంది సీత

పెట్టె మూతతీసి చూసింది ఉహు చేతికి తగలలేదు మళ్లీ చెయ్యి అంతా పెట్టి తడిమింది ఉహు గుడ్డలన్నీ గాలించింది. ఉహు లేదు ఏం అంత నలుసా తన ఇరుకు నయనాలకు కనపడకపోవటానికి పెట్టె బోర్లేసింది ఉహు

వళ్ళంతా ముచ్చెమటలు పోసింది

"ఏమిటే అలా గగ్గోలు పడుతున్నావు ఏమిటా చెమటలు" అని సానుభూతితో అడిగాడు రామం

"చెమటలేమిటండీ తలప్రాణం తోకకు వస్తుంటె" అంది సీత

"ఏమిటా కంగారు"

"కంగారు! బావుంది నాలుగు వరసల గొలుసు కనపడకపోతే కంగారా! లేక"

"అదా. అలా చెప్పవేం ఓసే."

"ఏం మీకు తెలిసా అబ్బ ఏది చెప్పండీ!"

"భద్రంగా ఉంది"

"ఏదండీ!"

"సుభద్రంగా ఉంది"

"ఏమిటా మాటకారితనం.. చెప్పరుంటే!"

"60 ఏళ్లనుంచీ ప్రజాసేవ చేస్తున్న బ్యాంకులో అగ్ని, చోర్య ప్రమాదాలకు లొంగని ఇనప్పెట్టెలో."

"ఏమిటండీ ఆ కులాసా కబుర్లు బ్యాంకులో తాకట్టుపెట్టారెప్పుడు? నాకు చెప్పకుండా"

"దానికేముంది? ఆ ఓట్లు కాస్తా అవగానే మన డబ్బు మనకు వచ్చేస్తుంది"

"ఏమిటో ఈ గోల డబ్బు కూ ఓట్లకూ"

"కేవలం పిచ్చి తల్లివే డిపాజిట్టు కట్టద్దూ మరి"

సైకిళ్ల గంటలు గణగణ మోగుతున్నయ్ నినాదాలు ప్రతిధ్వనిస్తున్నయ్

తలుపు తీయబోయింది సీత

వద్దన్నాడు రామం "అవన్నీ మనవి కావు వేరేవలు నాకు వస్తామని మళ్లీ అవతల ఆయనకు వెళ్లారు"

"కోతి అభ్యర్థికి డిపాజిట్టు కూడా దక్కదు" చెవుల్లో గింగురు మంటున్నయ్ ఆ మాటలు బోసి మెడ తడుముకుంటూ సీత భర్తకేసి చూసింది ఆమె ముఖంలో నెత్తురు చుక్క లేదు

కాసేపయాక ఆమె అంది "వచ్చినా నా ఓటు మీకియ్యను" ★


## గనోక్యూర్

అన్నిసెగలకు గంటలలో గుణము

ఈశ్వర ఫార్మశి, రాజమండ్రి.



# స్వాతంత్ర్య దినోత్సవపు ఆఫరు

తెలిగ్రాం అడ్రసు Crossword

## రు. 46,200

పోటీ నెం 26

## అన్నీ సరియైన 21 బహుమతులకు పంచిపెట్టబడును

అన్ని బహుమతులు గ్యారంటీ చేయుబడినవి -

| | | |
|---|---|---|
| అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు | 2200 లు |
| మొదటి రెండు వరసలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు | 250 లు |
| మొదటి ఒకవరస సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు | 35 లు |
| ఏ ఒక వరసైనా సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు | 20 లు |
| మొదటి రెండు అంకెలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు | రు | 5 లు |

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

ఇచ్చట చూపిన చదరంలో 2 నుండి 17 వరకు అంకెలు వాడినిలువుగాగాని, అడ్డముగగాని, అయిమూలలుగగాని ఎటు కూడినను మొత్తం 88 వచ్చునట్లు చేయవలెను ఒకసంఖ్య ఒకసారే వాడవలెను

ఆఖరు పోస్టింగు తేది 18-1-52 ఫలితము 29-1-52

ప్రవేశరుసుము: ఒక ఎంట్రీ రు 1/-,

4 ఎంట్రీలు రు 3/-లు, 8 ఎంట్రీల ప్రతిసెట్టు రు 5/-లు

గతపోటీ ఫలితం మొత్తం 34

| | | | |
|---|---|---|---|
| 10 | 3 | 16 | 5 |
| 6 | 15 | 4 | 9 |
| 7 | 14 | 1 | 12 |
| 11 | 2 | 18 | 8 |

రూల్సు పై రేటువంతున రుసుముతో సాదాకాగితం మీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును రుసుము మణిఆర్డరు ద్వారా గాని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని, బ్యాంకుడ్రాఫ్టు ద్వారాగాని పంపవలెను ఎంట్రీలు రిజిస్టరు కవరులో పంపితే మంచిది ఢిల్లీలో ఒక సుప్రసిద్ధ బ్యాంకులో డిపాజిటు చేసిన సీల్డుసొల్యూషనుకు సమానంగావున్న సొల్యూషనే సరియైనదిగా యెంచబడును సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడండి పై బహుమతి మొత్తము రు 46,200/లు మాకు చేరిన అంతా సరైన సొల్యూషనుల సంఖ్యను బట్టి మారును ఫలితములకుగాను ఎంట్రీలతో స్వంత అడ్రసు వ్రాసి బిళ్ళ అంటించిన కవరు పంపవలెను ఆర్గనైజరు తీర్పు ఖాయముగాను న్యాయబద్ధమైనదిగాను వుండును వీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రెసుకు పంపండి

**Redfort Trading Co, (44) Regd Post Box 1337, Katra Neel, DELHI**



# కెమేరాలు

మీకు ఏరకం కెమేరాలు కావాలన్నా మావద్ద భోకుధరలకు లభించును మరియు రోల్‌ఫిలింలు, డెవలప్పింగ్, ప్రింటింగ్, ఎన్లార్జింగ్ నవీన పద్ధతిలో మద్రాస్ రేట్లకు నిపుణతతో త్వరలో చేసి యిచ్చెదము

పోష్టుద్వారాకూడా పంపవచ్చును

## మూర్తి అండ్ కో,

బిసెంటురోడ్ :: విజయవాడ - 2